దేవరకొండ నియోజకవర్గం

ప్రజల మాట ప్రగతి బాట

III

ntnews.com

నమస్తే తెలంగాణ

సోమవారం 30 అక్టోబర్ 2023

# సీఎం సభకు ముమ్మర ఏర్పాట్లు

- చకచకా సాగుతున్న పనులు
- రేపు దేవరకొండలో బహిరంగ సభ
- లక్ష మంది హాజరయ్యే అవకాశం

దేవరకొండ, అక్టోబర్ 29: బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ మంగళవారం(రేపు) దేవరకొండలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ సమీపంలో నాలుగు వైపుల నుంచి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండటంతో పనులు చురుకుగా సాగుతున్నాయి. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుంచి సుమారు 1లక్ష మంది సభకు హాజరయ్యేందుకు రెండు రోజులుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక వైపు వాహనాల పార్కింగ్, మరో వైపు హెలిప్యాడ్ నుంచి 500మీటర్ల వద్ద బహిరంగ సభా వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. సభకు వచ్చే బీఆర్ఎస్ శ్రేణులకు ఇక్కట్లు కలగకుండా ఏర్పాట్లుచేస్తున్నారు. 2018 ఎన్నికల సభను కూడా ఇక్కడే నిర్వహించారు. సీఎం సభకు పెద్దఎత్తున జనాన్ని తరలించేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు.

చందంపేట : ఈనెల 31న దేవరకొండలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, ఉపాధ్యక్షులు ముత్యాల సర్వయ్య, యాసాని రాజవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. చందంపేట, నేరెడుగొమ్ము మండలాల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు సీఎం సభకు తరలిరావాలని కోరారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తుందని, ఎమ్మెల్యేగా రవీంద్రకుమార్ భారీ మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు.

మాల్: దేవరకొండలో మంగళవారం జరిగే సీఎం సభను విజయ వంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల(మాల్)లో ఆదివారం ముఖ్యకార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సభకు ప్రతి గ్రామం నుంచి ప్రజలు భారీగా తరలి రావాలని కోరారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దొంతం చంద్రశేఖరెడ్డి, బీసీసెల్ మండలాధ్యక్షుడు అశోక్, నాయ కులు వెంకటేష్, రమేష్, పులిరాజుగౌడ ఉన్నారు.



సీఎం కేసీఆర్ సభ కోసం కొనసాగుతున్న ఏర్పాట్లు



గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

## సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ గెలుపునకు సోపానాలు

- వాటికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు
- కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండ
- ఎమ్మెల్యే నోముల భగత్

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 29: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే ఎన్నికల్లో గెలుపునకు సోపానాలు అని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. మండలంలోని నాగార్జునపేటతండాకు చెందిన 25 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సం క్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తుందన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య, పీఏసీఎస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పగడాల పెద్దిరాజు, గుండాల కృష్ణ, నాయకులు ధూప్‌సింగ్, పోలెపల్లి సత్యం, సపావత్ హేమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

చందంపేట, అక్టోబర్ 29: ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై క్రాంతికుమార్ హెచ్చరించారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో కలిసి చందంపేట మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు నగదు రవాణా చేసినా, మద్యం సరఫరా చేసినా చర్యలు ఉంటాయన్నా రు. శాంతిభద్రతల విషయంలో విశ్వాసం పెంపొందించేందుకు ఈ కవాతు నిర్వహించామని చెప్పారు.



చందంపేటలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పెద్దదేవులపల్లిలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

త్రిపురారం, అక్టోబర్ 29: మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997–98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారికి చదువు చెప్పిన గురువులు గడ్డం వెంకట్‌రెడ్డి, బారి, రమేష్‌రెడ్డి, అంజంబాబాలను సన్మానించారు. గత స్మృతులను నెమరువేసుకున్నారు. 25 ఏండ్ల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యూసుఫ్ బాబా, ఖాసీం, బాలానాయక్, వీరస్వామి, నగేష్‌యాదవ్, అంజద్, కవిత, జ్యోతి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# తండాలకు మహర్దశ

- అన్ని గ్రామాల్లో వసతుల కల్పన
- ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు
- ఎటుచూసినా పచ్చదనం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

కొండమల్లేపల్లి, అక్టోబర్ 29 : గతంలో కనీసం రోడ్డు వసతికి కూడా నోచని తండాలు స్వరాష్ట్రంలో అన్నివసతులతో పచ్చదనం, పరిశుభ్రతతో విలసిల్లుతున్నాయి. సీఎం కేసీఆర్ 500జనాభా కలిగిన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు అధిక నిధులు కేటాయించడంతో అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయి. గిరిజనులు తమ ప్రాంతాన్ని తామే పరిపాలించుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించడంతో అభివృద్ధికి కేరాఫ్‌గా నిలుస్తున్నాయి.



చింతకుంట్ల గ్రామానికి వేసిన బీటీరోడ్డు




రామునిగుండ్లతండాలో నూతన నిర్మించిన పంచాయతీ భవనం

### జీపీల ఏర్పాటుతో అభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో అభివృద్ధి చెందాయి. దాంతో పాటు ప్రతి గ్రామ పంచాయతీకి అభివృద్ధి నిధులు మంజూరు చేస్తుండడంతో వాటిని గ్రామంలో మౌలిక వసతులు కల్పించారు. ఇప్పటికే పల్లె ప్రగతి ద్వారా ప్రతి గ్రామపంచాయతీలో వైకుంఠ ధామం, సెగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానాలు, ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ వంటి వాటిని కల్పించారు. దీనికి తోడు మిషన్ భగీరథద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందుతున్నాయి. దీనికి తోడు ప్రతి తండాకు బీటీ రోడ్డు వసతి కల్పించింది. దాంతో రవాణా మెరుగు పడి పల్లెలు సైతం పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాయి.

### 14 తండాలకు నిధులు..

కొండమల్లేపల్లి మండంలోని 14 తండాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసింది. ప్రతి గ్రామ పంచాయతీలో భవన నిర్మాణానికి రూ.20 లక్షల చొప్పున మంజూరు చేయగా చాలా గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. దీనికి తోడు అంబోతుతండా, చింతచెట్టుతండా, దంజిలాల్‌తండా, దేవరోనితండా, గన్యానాయక్‌తండా, గౌరికుంటతండా, గుడితండా, గుర్రపుతండా, జానిగానితండా, కేశ్యాతండా, కొర్రతండా, రమావత్‌తండా, రామునిగుండ్లతండా, వడ్త్యాతండా, వర్ధమానిగూడెం తండాలకు ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షల చొప్పున మంజూరు కాగా వాటిని ఆయా తండాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించారు. ఫలితంగా ప్రస్తుతం తండాలోని ఏ గల్లిలో చూసినా సీసీ రోడ్లే దర్శనమిస్తున్నాయి.

## బీటెక్ విద్యార్థినికి ఆర్థిక సాయం

పెద్దఅడిశర్లపల్లి, అక్టోబర్ 29: మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డుకు చెందిన బీటెక్ విద్యార్థిని అనూషకు ఆర్యవైశ్య సంఘం ఆదివారం రూ.79 వేలను ఆర్థికంగా సాయంగా అందజేసింది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు మిడియాల రామయ్య మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో అనూషను ఆదుకునేందుకు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి సముద్రాల శేఖర్, ఉపాధ్యక్షుడు మంచాల బా బు, కోశాధికారి మిరియాల సత్యం, వీరమళ్ల పరమేశ్, రామనాథం, లక్ష్మయ్య, బుచ్చయ్య, సోమగోపాల్, గట్టు శ్రీను, సోమగున్నయ్య, వెంకటేశం పాల్గొన్నారు.



విద్యార్థినికి ఆర్థికసాయం అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు